**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు:

8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి


## పోలవరం బ్యాక్ వాటర్ ముంపుపై సర్వే

**ఆరు నదుల ప్రవాహంపై జరపాలని సీడబ్ల్యూసీ నిర్ణయం**

ఖర్చు పోలవరం ప్రాజెక్టు అథారిటీదే!

**హైదరాబాద్, మే 30:** పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో గోదావరిలో పలు నదుల ప్రవాహాలు సజావుగా కలవకుండా, ముంపునకు కారణమవుతున్నాయన్న తెలంగాణ అభ్యంతరాలపై కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ) స్పందించింది. ఆయా నదుల ప్రవాహాలపై సర్వే చేసేందుకు సమ్మతి తెలిపింది. సర్వే చేయాలంటూ పోలవరం ప్రాజెక్టు అథారిటీ(పీపీఏ) కూడా సీడబ్ల్యూసీని కోరింది. నదుల క్రాస్ సెక్షన్లకు సంబంధించిన వివరాలూ అందించింది. సర్వేకయ్యే వ్యయాన్ని పీపీఏ భరించనుంది. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలంటూ హైదరాబాద్‌లోని కృష్ణా-గోదావరి బేసిన్ ఆర్గనైజేషన్ (కేజీబీవో)ను సీడబ్ల్యూసీ ఆదేశించింది.


సంపుటి : 1 | సంచిక : 298 | శనివారం 31-05-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


# 'బ్రహ్మోస్'తో పాక్‌కు నిద్ర లేని రాత్రులు

**- ఉగ్ర, వైమానిక స్థావరాల్ని ధ్వంసం చేసిన క్షిపణులు - ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు**

**- ఉగ్రవాద పాము మళ్లీ పడగ విప్పితే తొక్కేస్తాం - బిహార్, యూపీ పర్యటనలో ప్రధాని మోదీ**

**కాన్పూర్, మే 30:** బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్‌కు నిద్రలేని రాత్రులను మిగిల్చాయని ప్రధాని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో భారత సైనిక శక్తిని యావత్ ప్రపంచం కళ్లారా చూసిందని చెప్పారు. జమ్మూకశ్మీరులోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి మన బలగాలు దీటుగా బదులిచ్చాయని, పాక్‌లోని ఉగ్రవాదులకు తగిన గుణపాఠం నేర్పాయని తెలిపారు. శుక్రవారం మోదీ బిహార్, యూపీలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేయడంతో పాటు బహిరంగ సభల్లో పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో రూ.47,600 కోట్ల విలువైన 15 అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. రక్షణ రంగంలో పెద్దపెద్ద కంపెనీలు ఉత్తరప్రదేశ్‌కు వస్తున్నాయన్నారు. అమేఠీలో ఏకే203 రైఫిల్ తయారీ ప్రారంభమైందని చెప్పారు. ఈ సందర్భంగా మోదీ ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడారు. మన అక్కచెల్లెళ్ల సిందూరాన్ని తుడిచివేసిన ఉగ్రమూకల పీచమణిచామని, పాక్‌లోని వాళ్ల స్థావరాలను ధ్వంసం చేశామన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో భారత స్వదేశీ ఆయుధ శక్తి ప్రపంచానికి తెలిసిందని పేర్కొన్నారు. పాక్ భూభాగంలోని ఉగ్ర స్థావరాలను మన క్షిపణి వ్యవస్థలు ధ్వంసం చేశాయన్నారు. బ్రహ్మోస్ క్షిపణులు.. శత్రువులకు నిద్రలేని రాత్రులను మిగిల్చాయని మోదీ చెప్పారు. "ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. స్వదేశీ ఆయుధ సామర్థ్యం, మేకిన్ ఇండియా శక్తిని ఇది ప్రపంచానికి చూపించింది. పాకిస్థాన్‌లో



వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉగ్రస్థావరాలను కూడా నాశనం చేశాం. మన ఆయుధాలు, క్షిపణులు పాక్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి శత్రువులను వణికించాయి" అని ప్రధాని పేర్కొన్నారు. బ్రహ్మోస్ క్షిపణులతో తమ వైమానిక స్థావరాలపై భారత్ దాడి చేసిందని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వెల్లడించిన నేపథ్యంలో ప్రధాని మోదీ మన క్షిపణుల గొప్పతనం గురించి ప్రస్తావించడం గమనార్హం. అంతకుముందు ఆయన బిహార్‌లోని కారకత్‌లో రూ.48,520 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు. ఉగ్రవాదం పాములాంటిదని.. మళ్లీ పడగ విప్పితే ఏ కలుగులో దాక్కున్నా బయటికి లాక్కొచ్చి దాన్ని తొక్కి చంపేస్తామని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ భారత అమ్ములపొదిలోని ఓ బాణం మాత్రమేనని చెప్పారు. భారత సైన్యం దాడులతో దిగివచ్చిన పాకిస్థాన్.. యుద్ధాన్ని ముగించాలంటూ వేడుకుందని చెప్పారు. అణ్వాయుధ బెదిరింపులకు భారత్ భయపడదని, దాని ఆధారంగా నిర్ణయాలు తీసుకోదని తేల్చిచెప్పారు.

**శుభం ద్వివేది కుటుంబ సభ్యులకు ప్రధాని పరామర్శ**

పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన కాన్పూర్ వాసి శుభం ద్వివేది(31) కుటుంబాన్ని ప్రధాని మోదీ శుక్రవారం పరామర్శించారు. మోదీని చూడగానే కుటుంబ సభ్యులు బోరున ఏడ్చారని, వారికి ప్రధాని ధైర్యం చెప్పారని మృతుడి బంధువు సౌరభ్ తెలిపారు. ప్రధాని కూడా భావోద్వేగానికి గురయ్యారన్నారు. ఏడో తరగతి చదువుతున్న శివన్య తివారీ అనే బాలిక గీసిన 'ఆపరేషన్ సిందూర్' చిత్రపటాన్ని ప్రధాని నరేంద్ర మోదీ స్వీకరించారు. సభా వేదికపై నుంచి ఆ బాలిక గీసిన చిత్రపటాన్ని చూసిన మోదీ, దానిని తీసుకురావాలని తన భద్రతా సిబ్బందికి సూచించారు. అలాగే ఆ చిత్రపటంపై బాలిక పేరు, చిరునామా రాయమని అడిగారు. ఆమెకు తానే స్వయంగా ఒక లేఖ పంపుతానని హామీ ఇచ్చారు.

# అటవీ చట్టాలు సంస్కరించండి

**కేంద్రానికి రాష్ట్ర మంత్రి సీతక్క విజ్ఞప్తి**



**హైదరాబాద్, మే 30:**

అడవుల్లో నివసించే గిరిజనుల అభివృద్ధికి చేపట్టే కార్యక్రమాలను అడ్డుకోకుండా అటవీ శాఖ చట్టాలను సంస్కరించాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క విజ్ఞప్తి చేశారు. ఎస్డీఎఫ్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం పక్కాగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. పీఎం జన్మన్, ధర్తి అబజన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ అనే కేంద్ర పథకాల అమలుపై శుక్రవారం హైదరాబాద్‌లోని తాజ్ డెక్కన్ హోటల్‌లో జరిగిన ఆగ్నేయ రాష్ట్రాల సమావేశంలో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ, ఛత్తీసగఢ్, ఒడిశా, తెలంగాణ రాష్ట్రాల గిరిజన సంక్షేమశాఖ అధికారులు పాల్గొన్నారు. అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అటవీ పర్యావరణ మంత్రిత్వశాఖ నుంచి ఎదురవుతున్న ఇబ్బందులపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనులకు ప్రత్యేకంగా 22 వేలకుపైగా పక్కా గృహాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'ఇందిరా సౌరగిరి జల వికాసం' పథకం పేరిట పోడు భూములను రైతులు సద్యం చేసుకునేందుకు వీలుగా సౌర విద్యుత్తు - పంపుసెట్లను అందించి నీటి పారుదల వసతులను కల్పిస్తున్నట్లు తెలిపారు. సీఎస్ కె.రామకృష్ణారావు మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రతి పథకం ఫలితాలు అడవుల్లోని ప్రతి గిరిజనుడికి అందుతాయని చెప్పారు. కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ అదనపు కార్యదర్శి మనీష్ ఠాకూర్ మాట్లాడుతూ తెలంగాణలో అమలవుతున్న పథకాలను ప్రశంసించారు. సమర్థవంతంగా ఆయా పథకాల అమలుకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి శరత్, ట్రైఫైడ్ ఎండీ హృదేశ్ కుమార్, ఛత్తీసగఢ్ గిరిజన సంక్షేమశాఖ అధికారి సోన్‌మోని బోరో పాల్గొన్నారు.

# ఆర్ఆర్ఆర్‌పై ముఖ్యమంత్రి సమీక్ష

**హైదరాబాద్, మే 30:** రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగంపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. హైబ్రిడ్ యాన్యునిటీ మోడ్ విధానం (హ్యామ్)లో అభివృద్ధి చేయబోయే రోడ్లు, హైదరాబాద్-మంచిర్యాల గ్రీన్‌ఫీల్డ్ రహదారులపైనా చర్చించారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం రోడ్డు మొదలయ్యే చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు ఉన్న అలైన్‌మెంట్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. మార్గమధ్యంలో ఉన్న భూములు, నీటి వనరుల వివరాలు తెలుసుకున్నారు. వికారాబాద్ జిల్లా పూడూరు పరిధిలో రాబోయే



మార్గంపై పలు కీలక సూచనలు చేసినట్లు తెలిసింది. అదే విధంగా హ్యామ్ విధానంలో అభివృద్ధి చేయతలపెట్టిన పలు రోడ్ల గురించి కూడా ఆరా తీశారు. ఆర్అండ్‌బీ పరిధిలో హ్యామ్ కింద మొదటి దశలో 5,190 కి.మీ. మేర రోడ్లను నిర్మించాలని గుర్తించినట్లు అధికారులు సీఎంకు వివరించారు. మొదటి దశలో గ్రామ, మండల, జిల్లా అనుసంధాన రోడ్లు ఎన్ని ఉన్నాయనే వివరాలను కూడా తెలిపారు. హ్యామ్ రోడ్లపై జాగ్రత్తగా వ్యవహరించాలని సీఎం రేవంత్ సూచించినట్లు తెలిసింది. ఇక హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు కొత్త గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మించాలని నిర్ణయించిన నేపథ్యంలో అధికారులు రూపొందించిన మూడు ప్రతిపాదనలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎక్కడి నుంచి రహదారిని నిర్మించేందుకు అవకాశం ఉందనేదానిపై వివరాలు తెలుసుకున్నారు. ఈ మార్గంపైనా పలు సూచనలు చేశారు. కాగా, ఏషియన్ అథ్లెటిక్ చాంపియన్‌షిప పోటీల్లో స్వర్ణ పతకాన్ని సాధించిన అగసర నందినికి.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

# బీఆర్ఎస్ హయాంలో అస్తవ్యస్త పాలన

**- రేవంత్ పాలనలో సమస్యలు పరిష్కారం: తుమ్మల**

**- అధికారులు అవినీతికి దూరంగా ఉండాలి: ఉత్తమ్**

**- సన్నబియ్యంతో సర్కారుకు మంచిపేరు: కోమటిరెడ్డి**

**సూర్యాపేట,మే 30:** బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తంగా మారిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. రాజకీయ, ఆర్థిక సమస్యలున్నప్పటికీ సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అందరం కలిసి సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతున్నామని చెప్పారు. శుక్రవారం సూర్యాపేట కలెక్టరేట్‌లో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ధాన్యం కొనుగోళ్లు, వ్యవసాయం, భూభారతి, ఇరిగేషన్, ఇందిరమ్మ ఇళ్లపై నిర్వహించిన నల్లగొండ ఉమ్మడి జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో అగ్రగామిగా నిలిచిందన్నారు. రైతుభరోసాకు




రూ.13వేలకోట్లు, రైతుల రుణమాఫీకి రూ.21వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని శాఖల అధికారులు అవినీతికి ఆస్కారం లేకుండా పని చేయాలన్నారు. తప్పులు చేసే అధికారులు ఇబ్బందులు పడతారని హెచ్చరించారు. గత పదేళ్లలో అధికారుల అలసత్వం, అవినీతి ఎక్కువగా ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో వాటిన్నంటినీ విడనాడాలని ఆయన స్పష్టం చేశారు. మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వాటిని సక్రమంగా అమలు చేయడంలో కలెక్టర్లు ముఖ్యభూమిక పోషించాలని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో లేకపోయినా సన్నబియ్యం ఇస్తున్నందున ప్రభుత్వానికి మంచి పేరు వచ్చిందన్నారు.

# పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు..

**రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు : కేటీఆర్**

**లండన్:** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో.. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. దీంతో లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు. లండన్‌లో జరుగుతున్న బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు. ఈ సదస్సులో వివిధ దేశాల రాజకీయ నాయకులు, ప్రభావశీల వ్యక్తులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో 9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కేంద్రంగా సాగిన పాలన, ఆలోచనలు అద్భుత ఆవిష్కరణలుగా మారిన విధానంతో పాటు తెలంగాణ విజయ ప్రస్థానాన్ని కేటీఆర్ తన ప్రధానోపన్యాసంలో



వివరించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌లో టాప్ 5 మల్టీనేషనల్ కంపెనీల అతిపెద్ద క్యాంపస్‌లు నెలకొల్పాయి. టీఎస్ ఐపాస్‌తో సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం ప్రవేశపెట్టాం. కేసీఆర్ తీసుకొచ్చిన టీఎస్ ఐపాస్‌తో పెట్టుబడులను భారీగా ఆకర్షించింది. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి విప్లవాత్మక విధానం లేదు. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. తెలంగాణకు ఐటీ కంపెనీలు తీసుకువచ్చి 10 లక్షల మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాము. మినిమమ్ గవర్నమెంట్.. మ్యాగ్జిమమ్ గవర్నెన్స్ మా విధానం. తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి. తెలంగాణలో ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించామని కేటీఆర్ గుర్తు చేశారు.

# కేసీఆర్, ఈటల పాత బంధం చిగురించింది

**- శామీర్‌పేట ఫాంహౌస్‌లో ఈటలతో హరీశ్ భేటీ - బీజేపీలో బీఆర్ఎస్ విలీనం తథ్యం: మహేశ్ గౌడ్**

**హైదరాబాద్, మే 30:** కాళేశ్వరం విచారణ కమిషన్ నుంచి నోటీసులు రాగానే కేసీఆర్, ఈటల రాజేందర్ మధ్య పాత బంధం మళ్లీ చిగురించిందని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ వ్యాఖ్యానించారు. శామీర్‌పేటలోని ఓ ఫాంహౌసలో ఈటలతో హరీశ్‌రావు భేటీ అయ్యారని, అక్కడి నుంచి కేసీఆర్‌తో వారు ఫోన్‌లో సంభాషించారన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మహేశ్‌గౌడ్ మాట్లాడారు. బీఆర్ఎస్ ఒక మునిగిపోయిన నావ అని, ఆ నావలో ఉన్న వస్తువుల్లో వాటాల కోసమే కేసీఆర్ కుటుంబంలో కొట్లాట జరుగుతోందని చెప్పారు. అసెంబ్లీలో 8 సీట్లున్న బీజేపీతో బీఆర్ఎస్ కలిస్తే.. ఆ పార్టీ 8 సీట్లకే పరిమితమవుతుందన్నారు. కేసీఆర్ కూతురు కవిత, బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యల్ని పోల్చి చూస్తే బీజేపీలో బీఆర్ఎస్ విలీనం తథ్యమన్న సంగతి స్పష్టమవుతోందని వెల్లడించారు. రాజాసింగ్, కవిత వ్యాఖ్యలతో బీజేపీ, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం గుట్టు వీడిందన్నారు.

రాజాసింగ్ లేవనెత్తిన అంశాలకు జవాబు చెప్పకుండా.. రాహుల్‌పై విమర్శలు చేయడం బీజేపీ నేతల చేతగానితనమేనని మహేశ్ మండిపడ్డారు. 'పాక్‌పై యుద్ధంతో సాధించిందేంటి.. కోల్పోయింది ఏంటని ప్రజలు అడుగుతున్నారు.

## సంపన్నుల చేతుల్లో అసైన్డ్ భూములుంటే స్వాధీనమే

**హైదరాబాద్, మే 30:**

పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములు బడాబాబుల చేతుల్లో ఉంటే, వాటిని స్వాధీనం చేసుకుంటామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. అసైన్డ్ భూముల హక్కులను తండ్రి నుంచి వారసులకు బదిలీ చేసే అవకాశం గతంలో లేదని.. భూభారతి చట్టం కింద ఆ అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ఇవే భూములను పేదలు కొనుగోలు చేసి ఉంటే వారికీ హక్కులు కల్పిస్తామన్నారు. ధనవంతుల చేతుల్లో ఉంటే మాత్రం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని స్పష్టం చేశారు. సచివాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలను ప్రస్తావించారు. తొలి విడత రెవెన్యూ సదస్సులు నిర్వహించిననాలుగు మండలాల్లో 13వేల దరఖాస్తులు వచ్చాయనిచెప్పారు. చట్టబద్ధంగా పరిష్కరించగల అంశాలను పరిష్కరించామని, తిరస్కరించిన దరఖాస్తులకు ఎందుకు తిరస్కరించామనే వివరణ కూడా ఇచ్చామని తెలిపారు. సాదాబైనామా కింద ఆన్‌లైన్‌లో 9.26లక్షల దరఖాస్తులు ఉన్నాయన్నారు. సుప్రీంకోర్టులో స్టే ఉందని, దాన్ని ఎత్తివేయించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. రెవెన్యూ సదస్సుల్లోనూ అత్యధికంగా సాదాబైనామా దరఖాస్తులే వస్తున్నాయన్నారు. ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించాలనీ దరఖాస్తులొచ్చాయని, అలాంటి వాటిని ఆమోదించబోమని స్పష్టంచేశారు. రెండో విడత రెవెన్యూ సదస్సులు నిర్వహించిన 28 మండలాల్లో 46వేల దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. వాటిలో 21 శాతం దరఖాస్తులను పరిష్కరించామని తెలిపారు. సర్వే నంబరు ఒకచోట, భూమి మరోచోట ఉన్న రైతులకు వారి సర్వే నంబర్లలో ఉన్న భూ మార్పిడికి అవకాశం కల్పించామని చెప్పారు. ధరణిలో సక్రమంగా చేసి ఉంటే ఇవాళ ఇన్ని దరఖాస్తులు వచ్చేవి కావన్నారు. ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇళ్ల కోసం అర్హులైన 2.10లక్షల మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు చెప్పారు. ఇప్పటిదాకా రూ.135కోట్ల బిల్లులు చెల్లించామని చెప్పారు.

# మండల కాంగ్రెస్ నేతల్లో "అలజడి"

**డబ్బులు ఖర్చు చేసినాం! ఎమ్మెల్యే, ఎంపీ లను గెలిపించినం.!!**

**17 నెలలు గడిచిన పదవులు లేవాయే? పనులు ఇవ్వరా యే!!**

**పనులు, సంక్షేమ పథకాల పంపిణీ లో ఎమ్మెల్యే మేల్కొనకపోతే పార్టీ అధోగతే!**



**తొవ్వ, నెల్లికుదురు, మే 30**
మండలంలో ఓ నేత నేనే రాజు నేనే మంత్రి అన్న చందంగా వ్యవహరిస్తున్న తీరుతో మండల కాంగ్రెస్ నేతల్లో అలజడి రేపుతున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గడచిన టిఆర్ఎస్ పాలనలో మొక్కవోని ధైర్యంతో నేతల బెదిరింపులకు భయపడకుండా, ప్రలోభాలకు లొంగకుండా పార్టీ మారకుండా పార్టీ జెండాను భుజాన వేసి మోసిన కార్యకర్తలు, నేతలు అదే స్ఫూర్తితో గడచిన ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో గెలుపు కోసం అహర్నిశలు శ్రమించడమే కాకుండా తమ శక్తి వంచన లేకుండా కార్యకర్తల్లో ఉత్తేజం నింపడం కోసం డబ్బులు లక్షల్లో ఖర్చు పెట్టారు అనడంలో సందేహం లేదు. ఇదే క్రమంలో మా కష్టాలు తీరుతాయి, ఎంతోకొంత అభివృద్ధి చెందడంతో పాటు నమ్ముకున్న కార్యకర్తలకు సహాయం చేకూరుతుందని ఆశపడ్డ నేతలు పార్టీ అధికారంలోకి వచ్చి 18 మాసాలు అవుతున్న ఎమ్మెల్యే, ఎంపీలు వారి కోటా కింద వచ్చే అభివృద్ధి నిధులు ఎప్పటికప్పుడు ఒక్కరి ఇద్దరికే కట్టబెట్టడంతో మండలంలో నేతలు నిరాశ చెందుతున్నారనడంలో అతిశయోక్తి లేదు.. అంతేకాకుండా భోగాలు వారివి రోగాలు మావి అన్నట్లుగా ఉందంటూ వాపోతున్నారు. కార్యకర్తలను కూడా పెట్టేది మేము, దర్జాగా సీట్లలో కూర్చునేది వారు అంటూ బాహటంగానే చర్చించుకుంటున్నారు. పార్టీలో వర్గ పోరు తో వర్గాల్లో నలిగిపోతున్న నేతలు ఎందరో, దానికి తోడు సముచిత స్థానం లభించకపోవడం, పనుల్లో ప్రయారిటీ దక్కకపోవడం ఒకింత అసహనానికి గురవుతున్న తీరు నేతల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. ఇదే తీరు స్థానిక ఎన్నికల వరకు కొనసాగితే పార్టీ అధోగతి పాలవడం ఖాయమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ,ఎంపీలు వారి ధోరణి మార్చుకొని,ఎవరో ఒక నేత చెప్తే వినకుండా మండల సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసి పార్టీ కోసం నిరంతరం కష్టపడి, డబ్బులు సైతం ఖర్చు చేసిన నేతలను సమన్వయం చేసుకోనీ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు అందించి ఆదరిస్తే భవిష్యత్తులో అన్నిట్లో గెలుపు మనదే అన్నట్లుగా ఉంటుందని పార్టీ సీనియర్లు చర్చించుకుంటున్నారు. ధోరణి మార్చుకొని కష్టాలు తీరుస్తారా! అదే ధోరణి కొనసాగిస్తూ పార్టీని అధోగతి పాలు చేస్తారా!! వేచి చూడాల్సిందే!!

# పీఎం మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం..

**కేంద్రం పంటలకు మద్దతు ధర ప్రకటించడం హర్షనీయం..**

**బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు.**



**తొవ్వ, కేసముద్రం, మే30:**
ఖరీఫ్ సీజన్లో 2025 - 26లో 14 పంటలకు కనీసం మద్దతు ధర పెంచుతూ ప్రధానమంత్రి మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ నిర్ణయం పట్ల కేసముద్రం మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఉప్పునూతల రమేష్ ఆధ్వర్యంలో కేసముద్రం మున్సిపాలిటీ పరిధి పూలే సెంటర్ మరియు కేసముద్రం విలేజ్ బస్టాండ్ సెంటర్లో శుక్రవారం పిఎం నరేంద్ర మోదీ చిత్రపటానికి బిజెపి పార్టీ శ్రేణులు రైతులు హర్ష వ్యక్తం చేస్తూ క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జై జవాన్ ..జై కిసాన్ నినాదాలను సార్ధకం చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఒకవైపు దేశ రక్షణలో రాజులేని పోరాటం చేస్తూ శత్రుదేశాల నుండి దేశాన్ని కాపాడుతూ మరోవైపు దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది రైతులకు ప్రధానమంత్రి బిజెపి ప్రభుత్వం రైతులకు మరో బహుమతిని ప్రకటించడం యావత్ రైతాంగం మొత్తం హర్ష వ్యక్తం చేస్తుందని,మద్దతు ధరల పెంపు ద్వారా రైతులు ఆదాయం పెరిగి వ్యవసాయ రంగాన్ని స్థిరంగా ఉంచడానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా కోశాధికారి ఓలం శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పొదిల నరసింహారెడ్డి, జిల్లా కార్యదర్శి రామడుగు వెంకటాచారి, మండల ప్రధాన కార్యదర్శులు నాగేశ్వర చారి ,భువనగిరి ఉపేందర్ ,బచ్చు లక్ష్మీనారాయణ, మండల కోశాధికారి లెంకలపల్లి శ్రీనివాస్, మంగిశెట్టి నాగయ్య ,వేల్పుల ఐలయ్య, బోల్లోజు వీరన్న, సింగంశెట్టి మధు, పోలెపల్లి సంపత్ రెడ్డి , దమ్మాటి దేవేందర్, పొదిల వెంకట్ రెడ్డి, జుజ్జూరు వీర భద్రచారి ,రైతులు లక్కాకుల సత్యనారాయణ, భేతి వెంకన్న, పొదిల వెంకట్ రెడ్డి , సోసుకండ్ల సంపత్ రెడ్డి ,జూకంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలి..

**- విత్తనాల షాపులలో ఆకస్మిక తనిఖీలు..**

**- నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు.. - కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ ..**



**తొవ్వ ,కేసముద్రం, మే30:**
నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలని ఎస్సై జి.మురళీధర్ రాజ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పలు విత్తన దుకాణాలను మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న తో కలిసి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు పలు దుకాణాలలో ఉన్న వివిధ రకాల కంపెనీల విత్తనాలు ,స్టాక్ రిజిస్టర్లు , రసీదు పుస్తకాలు, ఇన్వేసులు, లైసెన్సులు, స్టాక్ బోర్డు గోదాం లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మురళిధర్ రాజ్ మాట్లాడుతూ డీలర్ల విత్తన చట్టం 1966 ప్రకారం విత్తన షాపుల డీలర్లు క్రయావిక్రయాలు జరుపుకోవాలని, ప్రభుత్వ అనుమతి పొందిన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలని, విత్తనాలు కొనుగోలు చేసే ప్రతి రైతుకు రసీదు తప్పనిసరిగా అందించాలని నిర్ణీత ధరలకు మాత్రమే రైతులకు విక్రయించాలని షాపు యజమానులకు సూచించారు. రైతులకు కనిపించే విధంగా లైసెన్సులు స్టాక్ బోర్డు ఏర్పాటు చేయాలని ఎవరైనా డీలర్లు నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కె.రవి కిరణ్, పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వినతి



**యాదాద్రి జిల్లా: వలిగొండ: తొవ్వ ప్రతినిధి: మే 30**
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారి ఏవో జగన్మోహన్ ప్రసాద్ కు మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2వ తారీఖు నాడు ఉద్యమకారులకు.ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వ మరోచరిత్ర తిరగరాయాలని ఆయన అన్నారు జార?ండ్ రాష్ట్రంలో ఇచ్చినట్లుగానే మన రాష్ట్రంలో 250 గజాల ఇంటి స్థలంతో పాటు ప్రతినెల 30 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బాకారం లావణ్య, భువనగిరి మండల అధ్యక్షులు కొండాపురం శ్రీనివాస్, వలిగొండ మండల అధ్యక్షులు గాజుల యాదగిరి, సీనియర్ నాయకురాలు రత్నపురం పద్మక్క, జిల్లా ప్రధాన కార్యదర్శి గంధ మల్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పొట్ట కిరణ్,రాష్ట్ర మహిళా కార్యదర్శి పిట్టల విజయలక్ష్మి, సీనియర్ నాయకులు కొత్త రామచంద్రర్,గంగాధర్, సత్తయ్య ,అల్లంపల్లి శంకరయ్య, ఏ స్వామి, రత్నం యాదగిరి, కోళ్లపాక మైసయ్య, భూపతి రాములు, అల్లంపల్లి లక్ష్మయ్య, కానుకుంట్ల పుష్పలత, గంధ మల్ల గోపాలు,తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పక్షాన నిరంతరం నిలిచే గొంతుక సీఐటీయు




**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :మే 30**
నిరంతరం కార్మికుల పక్షాన నిలిచే నిజమైన గొంతుక సీఐటీయు అని సీఐటీయు మండల కన్వీనర్ గొరిగే సోములు అన్నారు. శుక్రవారం సీఐటీయు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో హమాలి, గ్రామ పంచాయంతి, భవన నిర్మాణ కార్మిక సంఘం వివిధ కార్మిక రంగాలలో ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణలు జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఐటీయు దేశ వ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పాటుపడుతుందన్నారు.కార్మికుల శ్రమకు తగ్గ ప్రతిఫలం దక్కాలని, ఆరోగ్య భద్రత కల్పించాలని పోరాడుతుంది.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల కార్మికులు సీఐటీయూ సంఘంలో పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బందెల బిక్షం,నకిరేకంటి రాము,మేడి కిరణ్, లింగస్వామి, సత్తయ్య, బొడ్డు రమేష్, కాలిమేర లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పార్థివ దేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**తొవ్వ,ప్రతినిధి, ఖానాపూర్, మే 30:**
ఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాజకీయ నాయకుడు బొంతల వెంకటయ్య గారు 29-05-2025 నాడు హార్ట్ స్ట్రోక్ తో మరణించడం జరిగింది. వారి కుటుంబాన్నికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఒడిసిఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వా నాయక్, ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు , ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ , మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామ సహాయం ఉపేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు, ముచ్చ యాదగిరిరావు, కలిసి వారి కుటుంబాననికి ప్రగాఢ సానుభూతిని తెలిపి ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులకు ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

**తొవ్వ, ప్రతినిధి, చెన్నారావు పేట,మే30:**



నూతన దంపతులను కాంగ్రెస్ నాయకులు ఆశీర్వదించారు.. అమీనాబాద్ గ్రామ మాజీ వార్డ్ సభ్యులు రజిత సదయ్య దంపతుల కుమార్తె సౌమిక -విష్ణు వర్ధన్ ల వివాహ వేడుక నెక్కొండ మండలంలోని సుమంగలి ఫంక్షన్ హాల్ లో జరుగగా వీరి వివాహ వేడుకకి హాజరైన కాంగ్రెస్ నాయకులు నవ దంపతులను ఆశీర్వదించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ నాయకులుమాజీ వార్డు సభ్యులు బరిగెల సారయ్య ఐత తిరుపతి ఆకుల పెల్లి భిక్షపతి జన్ను స్వామి సౌరబ్ రాకేష్ ఐత రాంమోహన్ బరిగెల మహేష్ ఆకుల పెల్లి రవి కుమార్ బరిగెల రవి రాకేష్ రాజేందర్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ జవాన్‌కు సన్మానం




**తొవ్వ,కేసముద్రం,మే30:**
కేసముద్రం మున్సిపాలిటీ సబ్ స్టేషన్ తండ గ్రామానికి చెందిన మాలోత్ రాజు ఇటీవల పాకిస్తాన్ మరియు ఇండియ సింధూర్ ఆపరేషన్ యుద్ధంలో కేసముద్రం మున్సి పాలిటీ పరిది లోని సబ్ స్టేషన్ తండా కూ చెందిన మాలోత్ రాజు పాల్గొనడం గర్వకారణమని అగ్రోస్ రైతు సేవ కేంద్రం దన్నసరి క్రాస్ రోడ్డు యజమానులు ధారావత్ రాజును శాలువాతో సన్మానించారు .ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ కేసముద్రం మండల అధ్యక్షులు ననబల రమేష్ , ఏఎంసీ కేసముద్రం మాజీ డైరెక్టర్ ధారావత్ రమా- రవిందర్ నాయక్, బానోత్ నాగ, మాలోత్ బాలాజీ, బానోత్ రాజ్, బానోత్ సురేష్, బానోత్ వీరన్న తదితరులు పాల్గోన్నారు.

# కార్మికులకు అండ సిఐటియు జెండా:తుర్కపల్లి సురేందర్

**యాదాద్రి జిల్లా: వలిగొండ: తోవ్వ ప్రతినిధి: మే 30**
సంఘటిత ఆ సంఘటిత కార్మికులకు అండ సిఐటియు అని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ అన్నారు. సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం వలిగొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ముందు జెండావిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ 1970లో ఏర్పడిన ఉద్యోగ కార్మిక సంఘం సిఐటియు ఏర్పడ్డ నాటి నుండి నిరంతరం కార్మికులకు కోసం వాళ్ళ హక్కుల కోసం పోరాటాలు నిర్వహించి కార్మికుల పక్షాన నిలబడడం జరుగుతుందని అన్నారు. కార్మికుల పోరాడి సాధించుకున్న చట్టాలను అధికారంలో ఉన్న పాలకవర్గాలు చట్టాలను మారుస్తూ కార్మికుల శ్రమ ను దోపిడీ చేస్తున్నారని విమర్శించారు.ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా సిఐటియు చేసే పోరాటాల్లో కార్మికులు పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పిలుపునిచ్చారుఅనంతరం కార్మికులుస్వీట్లు. స్వీట్ల పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాజాదా రపు మల్లేశం, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ మండల నాయకులు కొండ



నరసింహ, ఉక్కుర్తి రాములు, ఎడవల్లి ఎల్లమయ్య, అమాలి కార్మిక సంఘం మండల అధ్యక్షులు జన్ని జంగయ్య, గాడి పెల్లి నరసింహ, వీరస్వామి, ఎల్లయ్య, తాళ్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందిస్తున్న రేషన్ సరుకులు డీలర్లు పారదర్శకంగా అందించాలి

## తహసిల్దార్ చంద. నరేష్

**తొవ్వ, నెల్లికుదురు, మే 30**
ప్రభుత్వం అందిస్తున్న రేషన్ సరుకులను ప్రభుత్వ చౌక ధరల డీలర్లు పారదర్శకంగా అందించాలని తహసీల్దార్ చంద. నరేష్ రేషన్ డీలర్లకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ సరుకులను ఒకే దఫాలో అందిస్తుందని, ఇట్టి ప్రక్రియను ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా నిరాటంకంగా కొనసాగించాలన్నారు. ప్రభుత్వం అందించే సరుకులను ప్రతి లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రేషన్ కార్డుల జారీ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు పాల్పడవద్దు అన్నారు. ప్రజా పంపిణీలో సరుకుల తూనికలు కొలతల్లో మోసాలకు పాల్పడితే రేషన్ డీలర్ రద్దు చేస్తాం అని హెచ్చరించారు. ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే తమకు తెలియజేయాలన్నారు. మూడు నెలల సరుకుల పంపిణీ లో తీసుకోవలసిన జాగ్రత్తలతో పాటు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో



నయాబ్ తహసీల్దార్ టీ. తరంగిణి, రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు బానోత్ రాజేశ్వర్ నాయక్, జిల్లా నేతలు కొయ్యేడి వెంకటేశ్వర్లు గౌడ్, గంకిడి ఎల్లారెడ్డి, మద్ది బుజ్జమ్మ( ప్రావీణ్య) గూగులోత్ శంకర్ నాయక్, శీలం మధు గౌడ్,బిలావత్ బాలు నాయక్ తదితరులు ఉన్నారు.

# చివరి దశలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ

**గత ఏడాది కంటే ఐదు రెట్లు అధికంగా ధాన్యం దిగుబడి....**

**రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**జిల్లా యంత్రాంగం ధాన్యం కొనుగోళ్ల, సేకరణ,రవాణా నిర్వహణపై నిమగ్నమై ఉంది.**

**అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి,**



**తొవ్వ తొర్రూరు, దంతాలపల్లి, నర్సింహులపేట మే. 30**
శుక్రవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కె.వీరబ్రహ్మాచారి, తొర్రూరు మండలం అమ్మాపురం, మాటేడు," దంతాలపల్లి మండలం "కుమ్మరికుంట్ల," "నరసింహులపేట మండల" కేంద్రాలలో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆయన అమ్మాపురం ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న ప్రస్తుత పరిస్థితులను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి కేంద్రాల నిర్వహకులు, రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు, ఈ కేంద్రంలో కేవలం 200 మెట్రిక్ టన్నుల దాన్యం మాత్రమే కలదని, ఈ రోజుసాయంత్రంలోగా మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు, మాటేడు ధాన్యం కొనుగోలు కేంద్రంలో ట్రాక్టర్స్ ద్వారా రోడ్డుపైకి దానియాన్ని తరలించి లారీలలో లోడ్ చేయడం జరుగుతుందని, సాయంత్రంలోగా పూర్తిస్థాయిలో ఈ కేంద్రంలో దానియాన్ని తరలించడం జరుగుతుందన్నారు, కుమ్మరికుంట్ల గ్రామంలో పూర్తిస్థాయిలో ధాన్యాన్ని లారీలకు షిఫ్ట్ చేయడం జరుగుతుందని అన్నారు,నర్సింహులపేట మండల కేంద్రంలో 200 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉందని, రవాణాలో కొంత జాప్యం ఉన్నందున సంబంధిత కాంట్రాక్టర్లతో, రైస్ మిల్లర్లు, హమాలీలను తో సంబంధిత రైతులు ఆకుతోట రఘుపతి, బొమ్మ శెట్టి వెంకన్న, భూక్య సూక్య, తోట సురేష్, జాటోతు శ్రీను, తండబోయిన వెంకన్న, లతో మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులు వివరిస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా లారీలను సమకూర్చారు, ఈ రోజు సాయంత్రం, రేపు ఉదయం లోగా ఈ కేంద్రంలో ధాన్యాన్ని మిల్లులకు తరలించడం జరుగుతుందని ఆయన వారితో చెప్పారు, ధాన్యం సేకరణ రవాణాపై అధికారులు తీసుకుంటున్న చర్యలను స్వయంగా చూసి రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు, ఈ రోజు సాయంత్రం, రేపు ఉదయం వర్షాలు పడే సూచన ఉన్నందున అందుకు తగిన విధంగా కేంద్రాల నిర్వహకులు రైతులు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు, పూర్తిస్థాయిలో జిల్లా కలెక్టర్, ప్రత్యేక అధికారులు, యంత్రాంగం ధాన్యం కొనుగోళ్లపై నిమగ్నమై ఉందని రైతులు ఎలాంటిభయాందోళనలకు చెందాల్సిన అవసరం లేదని అన్నారు, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కేంద్రంలోని కంట్రోల్ రూమ్ లో సంప్రదించాలని ఆయన కోరారు, ధాన్యం కేంద్రాలలో టార్పాలిన్స్, గన్ని సంచులు, ప్యాడీ క్లీనర్స్, అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు, ఏలాంటి నిర్లక్ష్యం వహించిన సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు, ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, సంబంధిత తాసిల్దారులు, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

## ఎం. పి డీ ఓ కిన్నెర యాకయ్య

**తొవ్వ,నర్సింహులపేట. మే. 30**
ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది తప్పనిసరి అని మండల అభివృద్ధి అధికారి కిన్నెర యాకయ్య అన్నారు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ అంజయ్య పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు, అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన సభలో అంజయ్య దంపతులను ఘనంగా సన్మానించారు, అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ కార్యాలయంలో విధులు నిర్వహించేటప్పుడు వివిధ



పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా వారికి తగిన సమాచారం ఇచ్చి ప్రజల మన్నన పొందిన మంచి అధికారి అంజయ్య అని కొనియాడారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శివప్రసాద్ వినోద్ సుధాకర్ రవికుమార్ వెంకన్న సాయి కృష్ణ సాయి కృష్ణ రబ్బానీ మౌనిక బేగం శ్రీకాంత్ బాలాజీ వెంకట్రాం రవి తదితరులు పాల్గొన్నారు.

# విత్తన, ఎరువుల డీలర్లు ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్స్ లు రద్దు చేస్తాం

## ఏ డి ఏ ఎ. శ్రీనివాసరావు




**తొవ్వ, నెల్లికుదురు, మే30**
మండలంలో విత్తన, ఎరువుల షాపులు నిర్వహిస్తున్న డీలర్లు ప్రభుత్వ నిబంధనల మేరకు క్రయవిక్రయాలను నిర్వహించాలని, అతిక్రమిస్తే షాపుల లైసెన్స్ లు రద్దు చేస్తామని మహబూబాబాద్ ఏ డి ఏ ఏ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం మండలంలోని రైతు వేదిక భవనంలో మండల టాస్క్ ఫోర్స్ టీం ఆధ్వర్యంలో విత్తన, ఎరువుల డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ షాపుల నిర్వహణలో , స్టాక్ రిజిస్టర్, ధరల పట్టిక, క్రయవిక్రయ వివరాలు రోజువారీగా నమోదు చేయాలన్నారు. రైతులకు విక్రయించేటప్పుడు రసీదులో పూర్తి వివరాలు పొందుపరిచి రైతుకు ఇవ్వాలన్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే శాఖా పరమైన చర్యలతో పాటు పీడి యాక్ట్ లు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో పలు కంపెనీల పేరుతో అమ్మకాలు చేస్తున్నట్లు తెలిస్తే మండల వ్యవసాయ అధికారికి గాని, పోలీసు, రెవెన్యూ శాఖలకు సమాచారం ఇవ్వవచ్చన్నారు. నిరంతరం షాపులపై నిఘా ఏర్పాటు చేస్తామని ఎలాంటి అవకతవకలకు పాల్పడిన సంబంధిత డీలర్లపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో స్థానిక తహసిల్దార్ చంద. నరేష్, మండల వ్యవసాయ అధికారి ఎస్కే యాస్మిన్, ప్రొఫెషనరీ ఎస్ఐ రామకృష్ణ, విత్తన షాపుల డీలర్లు వ్యవసాయ శాఖ ఏ ఈ ఓ లు తదితరులు ఉన్నారు.

# కళ్యాణ లక్ష్మి,షాద్ ముబారక్,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే.



**బయ్యారం,తోవ్వ,మే 30.**
బయ్యారం మండల కేంద్రంలో సోసైటీ కార్యాలయంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి కార్యక్రమాలను క్రమం తప్పకుండా అమలు చేస్తున్న తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కీ కృతజ్ఞతలు తెలిపారు.కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ 45 చెక్కులు,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 61 మొత్తం 106 మంది లబ్ధిదారులకు 61 లక్షల 95 వేల 836 రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. తహశీల్దార్ నాగరాజు, ఎంపీడీవో విజయ లక్ష్మి,సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్,చెరుకుపల్లి నరేందర్,జులకంటి సీతారాం రెడ్డి,కిషన్ నాయక్,సీఐ రవికుమార్,ఎస్ఐ తిరుపతి,తమ్మిశెట్టి వెంకటపతి,గుంజ వీరస్వామి,రాస మల్ల నాగేశ్వరరావు,పగడాల శ్రీనివాస్,ఎస్ కే బాబా,వీరబోయిన సంపత్,మండ నాగరాజు, పోతుగంటి సుమన్,బొమ్మ కంటి రాంబాబు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన తాసిల్దార్ ను కలిసిన ప్రజాసంఘాల నాయకులు

**తొవ్వ, నర్సింహులపేట మే. 30**
బదిలీపై నరసింహులపేట మండలానికి వచ్చిన నూతన తహసిల్దార్ రమేష్ బాబును శుక్రవారం కెవిపిఎస్ ఎంఆర్పిఎస్ ప్రజాసంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కురంది సురేష్, మందుల యాకుబ్ మందుల పరుశురాములు, డప్పుకాటి వెంకన్న, మంచాల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు



Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

తొవ్వ

31 - 05 - 2025

శనివారం,

జనరల్ న్యూస్

# ముఖ్యమంత్రిని కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే ..

## విద్య అభివృద్ధికి సహకరించిన ముఖ్య మంత్రికి ధన్యవాదాలు తెలిపిన ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి





**తొవ్వ ,ప్రతినిధి ,మే 30:**


పాలకుర్తి శాసనసభ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ,నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి శుక్రవారంహైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజల అభ్యున్నతికి పూనుకునే సంకల్పంతో, ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్‌ను మంజూరు చేయడం గర్వకారణంగా, ప్రగతికి నిదర్శనంగా నిలిచిందన్నారు ..ఈ సందర్భంగా, పాలకుర్తి శాసన సభ్యురాలు , నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ విద్యా సదుపాయం స్థానిక విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తును అందించడంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు.. వచ్చే విద్యా ప్రగతిని వివరించి, త్వరలోనే నిర్మాణ కార్యక్రమాలు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు..పాలకుర్తి నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల పట్ల మద్దతు తెలిపిన ఎమ్మెల్యే ఇంచార్జ్ గారికి స్థానికులు అభినందనలు తెలియజేశారు..

# ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఆత్మహత్య

తొవ్వ డెస్క్ .మే 30:

ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదని చేతిపై సూసైడ్ నోట్ రాసుకొని ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి..!!రంగారెడ్డి జిల్లా యాచారం మండలం చింతపట్ల గ్రామానికి చెందిన అశోక్ అనే వ్యక్తి తనకు ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఉరివేసుకొని ఆత్మహత్య నా చావుకి కారణం కాంగ్రెస్ నాయకుడు మా బావ బండ యాదగిరి అని, ఇందిరమ్మ ఇల్లు గురించి అంటూ చేతిపై రాసుకొని మరీ ఆత్మహత్యకు పాల్పడ్డ అశోక్..





# తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ దేవుడే

## అమెరికాలో బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి దయాకర్ రావు





**తొవ్వ ,ప్రతినిధి ,మే 30:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం మరియు బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల సందర్భంగా, డల్లాస్ నగరంలో %దీ=ా ఖూూ% యువజన విభాగం పర్యవేక్షణలో సన్నాహక సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఇతర ప్రాంతాల నుండి వందలాది మంది యువత, విద్యార్థులు మరియు యువ నాయకులు పాల్గొన్నారు, వీరితో పాటు నార్త్ టెక్సాస్ విశ్వవిద్యాలయం, టెక్సాస్ విశ్వవిద్యాలయం డల్లాస్ వంటి ప్రముఖ విశ్వవిద్యాలయాల విద్యార్థులు పాల్గొన్నారు.సమావేశానికి ముఖ్య అతిథులుగా బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, వి శ్రీనివాస్ గౌడ్, ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు గారు మాట్లాడుతూ.. పేదల కోసం, గ్రామాల కోసం, రైతుల కోసం విప్లవాత్మక మార్పులు అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టిన ఘనత నందమూరి తారక రామారావు కేసీఆర్ లే అన్నారు. తెలంగాణకు నీళ్లు తెచ్చిన దార్శనిక నాయకుడుకేసీఆర్ ని ప్రజలు దేవుడిలా చూస్తున్నారని గుర్తు చేశారు మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఘనత . ఆయన నాయకత్వం తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించిందన్నారు .మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తన గానంతో సభ్యులను మంత్రముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్, గదరి కిషోర్, పైలట్ రోహిత్ రెడ్డి, నాయకులు గ్యాదరి బాలమల్లు, జాన్సన్ నాయక్, ముట జయసింహ, పుట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఆశిష్ యాదవ్, అభిలాష్ రంగినేని పాల్గొన్నారు.ముందుచూపుతో యువతతో గ్రాండ్ మీటింగ్ నిర్వహించినందుకు కోఆర్డినేటర్ మహేష్ బిగాల ని బృందం కృతజ్ఞతలు తెలిపారు.

# ఒడిశా విజిలెన్స్ అధికారుల వలలో అవినీతి తిమింగలం





**తొవ్వ ,ప్రతినిధి**

చీఫ్ ఇంజనీర్ ఇంట్లో గుట్టలు గుట్టలుగా నోట్ల కట్టలు పట్టుకున్న విజిలెన్స్ అధికారులు

ఒడిశా గ్రామీణాభివృది శాఖలో చీఫ్ ఇంజనీర్ గా పని చేస్తున్న బైకుంఠనాథ్ కు సంపదకు మించి ఆస్తులు ఉన్నాయని అతని ఇంటిపై దాడులుచేసిన ఒడిశా విజిలెన్స్ అధికారులువిజిలెన్స్ అధికారులు వస్తున్నారని తెలిసి ఫ్లాట్ నుండి నగదు బయటకు విసిరేసిన బైకుంఠనాథ్ఇంట్లోకి వెళ్ళి చూడగా దాదాపు రూ.2 కోట్ల నగదు, బంగారం పట్టుబడ్డాయి గుట్టలుగా ఉన్న నగదు చూసి ఆశ్చర్యపోయి, బైకుంఠనాథ్ పై అక్రమ సంపాదన కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్న అధికారులు

# హామీలు ఘనం... అమలు శూన్యం....

**భరోసా పెన్షన్లు పెంచుతామని ఆశ పెట్టారు.**

**ఆర్టీసీ బస్సుల ఫ్రీ తో ఎవరికి ఉపయోగం...**

**గ్రామాల్లో మళ్ళీ పాత రోజులు..**

**మంచాల మండలంలో వివిధ గ్రామాల ప్రజల అభిప్రాయం పై ప్రత్యేక కథనం..**

**తొవ్వ. మంచాల. మే 30:**



అంతన్నాడు.. ఇంతన్నాడు.. అధికారంలోకి వస్తే ఎన్నో చేస్తా అన్నాడు ,ఒంటరి మహిళకు 3 వేలు వృద్ధాప్య ఫెన్షన్ 4 వేలు కళ్యాణ లక్ష్మి తులం బంగారం అంటూ అందిన కాడికి మాయ మాటలు చెప్పి ఓట్లు ఏసుకొని గద్దెనెక్కాడని నేడు రైతులు ప్రజలు ఇబ్బందులు పడుతున్న మా ఆవేదన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పట్టడం లేదని ఇబ్రహీం పట్నం నియోజకవర్గం మంచల మండల ప్రజలు ఆవేదనతో ఆక్రోశం వెళ్లగక్కారు శుక్రవారం మంచాల మండల ప్రతినిధి తెలంగాణ ఆవిర్భావ వేడుకల సమయాన కాంగ్రెస్ ప్రజా పాలనా పై ప్రత్యేక కథనం తేవడానికి మంచాల మండలం లోని పలు గ్రామాలూ తిరిజి రైతులు మహిళలు వృద్దులు ఒంటరి మహిళల మనోభావాలను అక్షర రూపం గా వెల్లడించారు ఈ సందర్భంగా రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఇంకా పది కాపులు పడుతున్నారని అధికారులు వర్షాలకు ధాన్యం తడిసిపోతున్న పట్టించుకోవడమా లేదని అదేవిధంగా రాబోయే వర్ష కాలం సమీపిస్తున్న దృశ్య రైతులకు విత్తనాలు ఎరువులు లేవని



జిలుగు వితన్నల కోసం వేచి చూస్తున్నామని అన్నారు , నారు మడి నుంచి మొదలు ప్రతి సందర్భాల్లో ఎరువులు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం బాధ్య త అని రైతులు ఆవేదన వ్యకతం చేశారు . అదేవిధంగా సహకార బ్యాంకు వద్ద కూర్చున్న మహిళల లను కాంగ్రెస్ పాలనా పై అడుగగా మోసకారి ప్రభుత్వం అని, ఎన్నో హామీలు ఇచ్చి ఒకటి అమలు చేయడం లేదని కేవలం బస్ మాత్రమే ఫ్రీ అని దానివల్ల మహిళలు ఏమి ఉపయోగం ఉంటుందని 4 వేలు ఫెన్షన్ ఇస్తామని ఆశ చూపి నేడు ముసలి ,ముతక పేదలను వంచించారన్నారు . గాంధీ గారు చెప్పినట్టుగా గ్రామా స్వరాజ్యమే దేశ సౌబగ్యమని నేడు మల్లి గ్రామాలూ వట్టిపోయి వలసలకు పోతున్నాయని ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి ఇచ్చిన హామీలు నెరవేర్చలేన్నారు



**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



శనివారం 31 మే 2025 పేజీలు 2

తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి


## సిసి రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల టౌన్, మే 30**

జగిత్యాల పట్టణ 25వ వార్డులో 8లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం డిఈ వరుణ్ ఏఈ లు శరన్ అనిల్ మాజీ కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్ అరుమూళ్ళ పవన్ శివనూరి రాకేష్ దుమాల రాజ్ కుమార్ ఆరిఫ్ వామన్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇళ్లు ఇంకెప్పుడు?

**- ఎదురుచూపుల్లో కరీంనగర్ నియోజకవర్గ ప్రజలు - నేతల విభేదాలతో ఏర్పడని ఇందిరమ్మ కమిటీ**

కరీంనగర్ : కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పథకాలలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఒకటి. రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున నిర్మించి పేదలకు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం బడ్జెట్‌లో నిధులు కూడా కేటాయించింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందించి పనులు చేపడుతున్నా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో మాత్రం ప్రజలకు ఆ యోగం పట్టడం లేదు. గ్రామ, జిల్లా స్థాయిల్లో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసి ఆ కమిటీల పర్యవేక్షణలో లబ్ధిదారులను గ్రామ సభల్లో గుర్తించి జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తారు. ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆమోదంతో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియ పూర్తవుతుంది. జిల్లాలోని చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లో ఈ ప్రక్రియను పూర్తిచేసి ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందించడంతో పాటు ఇళ్ల నిర్మాణ పనులు కూడా జరుగుతున్నాయి.

ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ మధ్య ఆధిపత్య పోరు జరుగుతున్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఉన్న ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఏ నిర్ణయం తీసుకోలేక కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇందిరమ్మ ఇళ్ల ప్రతిపాదనలను పెండింగ్‌లో పెట్టారని అంటున్నారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఇప్పటికీ ఇందిరమ్మ కమిటీలనే ఏర్పాటు చేయలేదు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా బీఆర్ఎస్‌కు చెందిన గంగుల కమలాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు సూచించినవారినే ఇందిరమ్మ కమిటీలలో నియమిస్తున్నారు. అయితే ఇక్కడ అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీ చేసి ఓడిపోయి నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న పురుమల్ల శ్రీనివాస్ ఇందిరమ్మ కమిటీలకు సభ్యుల పేర్లతో పాటు మరికొన్ని పదవుల కోసం ప్రతిపాదనలు చేస్తూ ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి జాబితా పంపించారు. అలాగే సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి కూడా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పట్టణంలోని 60 డివిజన్లలో ఇందిరమ్మ కమిటీలలో చేర్చాల్సిన వారి పేర్లను ఇచ్చారు. వీరిద్దరూ జిల్లాకే చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్‌తో సఖ్యత లేకుండా ఉండడం, వారిద్దరినీ ఆయన మరో మంత్రి శ్రీధర్‌బాబు వర్గీయులుగా గుర్తించి దూరం పెడుతున్న కారణంగా వారి ప్రతిపాదనలు అమలుకు నోచుకోలేదు. అలాగని మంత్రి పొన్నం ప్రభాకర్ ఇందిరమ్మ కమిటీలను వేయించారా అంటే అదీ లేదు.

### నెహ్రూ, ఇందిర స్వాతంత్ర్యానికి

# ముందు పుట్టినోళ్లు

**మోదీ, కిషన్‌రెడ్డి, సంజయ్ ఆజాదీ తర్వాత పుట్టారు ..**

**చరిత్ర తెలియక నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు**

**గాంధీభవన్‌లో అటెండర్ పోస్టు ఇచ్చినా చేస్తా: జగ్గారెడ్డి**

**హైదరాబాద్, మే 30:** ఇందిరాగాంధీ, నెహ్రూల చరిత్ర తెలియని బీజేపీ నేతలు.. నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి అన్నారు. మోతీలాల్, జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ స్వాతంత్రానికి ముందు పుడితే.. మోదీ, కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రఘునందన్‌రావు ఆ తర్వాత పుట్టారని అన్నారు. వీరికి కాంగ్రెస్ చరిత్ర తెలియాలంటే ఆదిత్య 369 సినిమాలో చూపించినట్లుగా టైం మెషీన్‌లో 145 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ పుట్టి 145 ఏళ్లు అయితే.. బీజేపీ పుట్టి 45 సంవత్సరాలే అయిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి, బీజేపీ చరిత్రలకు వందేళ్ల అంతరం ఉందన్నారు. బీజేపీది కాంగ్రెస్ పార్టీ మునిమనవడి వయసని అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. కిషన్‌రెడ్డి మొట్టికాయలకు రఘునందన్‌రావు మైండ్ బ్లాంక్ అయిందని, అందుకే ఆయన చరిత్ర వక్రీకరించి మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. రఘునందన్‌రావుది రాహుల్‌గాంధీని విమర్శించే స్థాయినా..? అని ప్రశ్నించారు. దేశాన్ని గాంధీ కుటుంబం పరిపాలించిన రోజున.. ఇవాళ వారిని విమర్శిస్తున్న బీజేపీ నాయకులు పుట్టనే లేదని అన్నారు. తమ నేతగా చెప్పుకోడానికి బీజేపీకి ఎవరూ దిక్కు లేక.. కాంగ్రెస్ నాయకుడు సర్దార్ పటేల్ పేరును వాడుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ సముద్రంలోని ఒక బిందెడు నీళ్లను తీసుకుని జీవిస్తున్నారని ఎద్దేవా చేశారు. నెహ్రూ ప్రధాని అయ్యాక.. 543 సంస్థానాలను భారత్‌లో విలీనం చేశారని జగ్గారెడ్డి తెలిపారు. కశ్మీర్.. భారత్ నుంచి విడిపోకుండా కాపాడిన ఘనత నెహ్రూదేనని చెప్పారు. కశ్మీర్ ప్రజల కోసం ప్రత్యేక చట్టాన్ని తెచ్చి.. ఆ సమస్యను సున్నితంగా పరిష్కరించారని వెల్లడించారు. రాహుల్ తాత ముత్తాతల చరిత్రను కొత్త తరం తెలుసుకోవాలని, అప్పుడు వారికి బీజేపీ నిజ స్వరూపం తెలుస్తుందన్నారు. చరిత్ర తెలుసుకోకుండా బీజేపీ నేతలు హోదాలను మరచి గాంధీ కుటుంబంపై చిల్లరగా మాట్లాడుతున్నారని విమర్శించారు. వారు పద్ధతి మార్చుకోకుంటే తానూ చిల్లరగా మాట్లాడాల్సి వస్తుందని హెచ్చరించారు. మీడియాలో ఫోకస్ కోసమే రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని మండిపడ్డారు.

## ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

**జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం**

కొనరావుపేట:మే.30

రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు ఎంఆర్పి కన్నా అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం హెచ్చరించారు. కోనరావుపేట, నిజామాబాద్, ధర్మారం, ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. దుకాణాలకు సంబంధించిన లైసెన్స్,సోర్స్ సర్టిఫికెట్, ఓ ఫామ్స్, సరైన పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని ఎరువుల దుకాణదారులకు సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయించినట్లయితే డీలర్ షిప్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రతి షాపులో విత్తనాల ధరలు, స్టాక్కు సంబంధించిన బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే లైసెన్సులను రెన్యూవల్ చేసుకోవాలని అన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పకుండా రశీదు తీసుకోవాలని. రైతులు లైసెన్స్ పొందిన దుకాణాల నుండే విత్తనాలను కొనుగోలు చేయాలని విత్తన రకం, సంబంధిత బిల్లును తీసుకొని బిల్లులను పంటకాలం పూర్తి అయ్యేవరకు జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. అనుమతి లేని విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీలలో స్థానిక మండల వ్యవసాయ అధికారి సందీప్ పాల్గొన్నారు.

## ఘనంగా సుదర్శన చక్ర కళావాహన హెూమం

**- జూన్ 3,4,5 తేదీలలో సుదర్శన చక్రం పునః ప్రారంభోత్సవాలు**



తొవ్వ, ప్రతినిధి. మే 30: మానుకోట పట్టణంలోని సుమారు ఆరు శతాబ్దాల అతి పురాతన శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామివారి ఆలయంలో భిన్నమైన సుదర్శన చక్రం పునః ప్రతిష్టాపన కార్యక్రమాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ మేరకు ఆలయ విమాన గోపురంపై ఏర్పాటు చేసిన సుదర్శన చక్రం భిన్నమైన నేపథ్యంలో అదే స్థానంలో నూతనంగా మరో సుదర్శన చక్రాన్ని పునః ప్రతిష్టించడానికి ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రధాన అర్చకులు శ్రీ ముదుంబై లక్ష్మీ నారాయణాచార్యుల నేతృత్వంలో వేదమూర్తులు ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను రూపొందించారు. జూన్ 3,4,5వ తేదీలలో పునః ప్రతిష్టాపన కార్యక్రమాలు జరుగనున్నాయి. ఈ కార్యక్రమాలలో భాగంగా గురువారం భిన్నమైన సుదర్శన చక్రంను ప్రత్యేక పూజలు చేపట్టి తొలగించారు. భిన్నమైన సుదర్శన చక్రంలో ఉన్న మంత్రపూరిత శక్తిని కలశమునందు ఆహ్వానించి గర్భాలయంలో భద్రపరిచారు. కార్యక్రమంలో కళావాహన హెూమం అత్యంత భక్తి శ్రద్ధలతో వేదమంత్రాల సాక్షిగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.జై శ్రీమన్నారాయణ అంటూ భక్తులు స్వామివారి నామ స్మరణగావించారు.అర్చకులు ముదుంబై లక్ష్మీ నారాయణా చార్యులు మాట్లాడుతూ..అతి ప్రాచీనమైన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవాలయమున అర్చామూర్తిగా వేంచేసియున్న స్వామి వారి చల్లని చూపుతో మన పూర్వీకులతో పాటు మనము కూడా వారి అనుగ్రహముతో తరించిన వారమే న్నారు. అనుక్షణం మన రక్షణకై మనపై కరుణామృతమును కురిపించే స్వామివారికి ఎల్లవేళలా మంగళము కలగాలని (వారు చల్లగా ఉంటే మనము చల్లగా ఉంటాము) ఆశిస్తూ వారి సన్నిధిలో జరుపబోవు సుదర్శన చక్ర పునః ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని యధాశక్తి కైకర్యాన్ని అందించి ఇట్టి మహోత్తర కార్యక్రమాన్ని నిర్విహిస్తున్న వారికి సహకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో అర్చకులు గౌతమ్ పురోహిత్, దత్తు, ఆలయ కమిటీ నిర్వాహకులు చాపల బాపురెడ్డి, సింగ మనోహర్, మొగిలి ప్రసాద్ రెడ్డి, కొల్లూరు రవికుమార్, ఇనుగాల సుధాకర్ రెడ్డి, గాంతి మధుసూదన్ రెడ్డి, మొగిలి మధుకర్ రెడ్డి, పరకాల ఉపేందర్ రెడ్డి, బోనగిరి గిరిధర్ గుప్తా, కైరంకొండ లలిత తదితరులు పాల్గొన్నారు.బవిరిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కండి

**రాష్ట్రంలో అప్పులభారం ఉంటే శ్వేత పత్రం విడుదల చేయాలి.**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ ఒంటరి పోరుకైనా రెడీ.**

**కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో సన్నగిల్లిన విశ్వానం,ప్రజలకిచ్చిన హామీలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయాలి.**

**ప్రభుత్వ యంత్రాంగంపై అజమాయిషీ కరువు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రి వెంకటస్వామి**




కరీంనగర్ మే 30

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తో సిపిఐ స్నేహపూర్వకంగా ఉన్నప్పటికీ ప్రజాసమస్యలపై ప్రజలపక్షాన సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి సీపీఐ శ్రేణులకు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రి వెంకటస్వామి పిలుపునిచ్చారు.శుక్రవారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సీపీఐ నూతన జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్న వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో 16 నెలల కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందన్నారు. ప్రభుత్వ యంత్రాంగంపై పరిపాలకుల అజమాయిషీ లేకుండా పోయిందన్నారు. కొంత మంది మంత్రులు,ఎమ్మెల్యేలపై ప్రజల్లో విశ్వాసం కోల్పోవడం దురదృష్టకరమన్నారు. స్నేహపూర్వకంగా ఉన్న కమ్యూనిస్టు పార్టీ అనేక మార్లు సూచనలు సైతం చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోల్పోతే ప్రజలు బిఆర్ఎస్ వైపు చూసే పరిస్థితి ఉందని, ప్రత్యామ్నాయంగా బీజేపీ కూడా ప్రయత్నాలు చేస్తుందన్నారు. కమ్యూనిష్టులు రాజకీయ ప్రత్యామ్నాయం వైపు ఆలోచించే దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని,వామపక్ష , ప్రజాతంత్ర, లౌకిక శక్తులతో ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సక్రమంగా సంక్షేమ పథకాలు,పేదలకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి మంచి కార్యక్రమాలు చేసే విధంగా సలహాలు,సూచనలు ఇస్తున్నామని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నరని, సమగ్రమైన అభివృద్ధి కోసం ఉద్యమ కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. పదేళ్ల కెసిఆర్ ప్రభుత్వంలో కరెంటు కోతలు లేకపోగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉచిత కరెంటు అని చెబుతూనే కోతలు మొదలయ్యాయని, విద్యుత్ శాఖపై కనీస నియంత్రణ కొరవడిందన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అధికారుల్లో జవాబుదారీ తనం లేదని,అవినీతి,అక్రమాలు పెరిగిపోయిందన్నారు. సీపీఐ 23వ జిల్లా మహాసభలు రెండు రోజుల క్రితం విజయవంతంగా ముగిశాయని,మహాసభలో ప్రజాస్వామ్య బద్దంగా నూతన జిల్లా నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు.నూతన జిల్లా కార్యదర్శిగా పంజాల శ్రీనివాస్ ను ఎన్నుకోవడం జరిగిందని వెంకటస్వామి తెలిపారు.మహాసభలో కొన్ని తీర్మానాలు చేశామని శాతవాహన యూనివర్సిటీ పరిధిలోనే ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని,అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై జాతీయ స్థాయిలో అందోళనలకు సిద్ధం కావాలని, కరీంనగర్ నగరంలో డంప్ యార్డు సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని, ఇండ్లు, ఇళ్లస్థలాలపై రాజకీయ జోక్యం లేకుండా నిజమైన పేదలకే ఇవ్వాలని,నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, గత కెసిఆర్ ప్రభుత్వంలో వందల కోట్లు, ఖర్చు పెట్టి నిర్మాణం పూర్తి చేసిన డబుల్ బెడ్రూంలు నిరుపయోగంగా ఉన్నవాటిని పేదలకు పంపిణీ చేయాలని, లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ఆక్రమించి పేదలకు పంచుతామని తీర్మానాలు చేశామని తెలిపారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే అని పదేపదే చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డి దానిపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.గతంలో సీఎం, హెూం మినిస్టర్ మాత్రమే హెలికాప్టర్ వినియోగించే వారని,కానీ నేడు మంత్రులందరూ వినియోగించుకుంటూ ప్రజా ధనం వృధా చేస్తున్నారన్నారని, నిధుల కొరతా ఉన్న సమయంలో మంత్రులు ఈ విధంగా ప్రజా ధనాన్ని వృధా చేయడం ఎంతవరకు సమంజసమని వెంకటస్వామి ప్రశ్నించారు. కరీంనగర్ జిల్లాలో సిపిఐ పార్టీని నిర్మాణపరంగా గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు చేసుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సిపిఐ తో అవగాహన చేసుకొని ఎన్నికల్లో సీట్లు కేటాయించి పోటీ చేస్తే మంచిదని, లేదంటే సిపిఐ ఒంటరిగానైనా పోటీ చేసి తన బలం ఏంటో నిరూపించుకుంటుందని అన్నారు.సిపిఐ జిల్లా మహాసభలో జాతీయ, రాష్ట్ర, జిల్లా రాజకీయ పరిస్థితులపై చర్చించి వచ్చే మూడేళ్ల లో కమ్యూనిస్టు ఉద్యమ కార్యాచరణ రూపొందించుకోవడం జరిగిందన్నారు. నూతనంగా 39 మందితో జిల్లా కౌన్సిల్, 14 మందితో జిల్లా కార్యవర్గంను ఎన్నుకోవడం జరిగిందని వెంకటస్వామి తెలిపారు.

**జిల్లాలో సిపిఐని బలోపేతం చేయడం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తా.**

**సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**

భారత కమ్యూనిస్టు పార్టీ. సీపీఐ పార్టీని జిల్లావ్యాప్తంగా బలోపేతం చేయడం కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారు.విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ చరిత్రలో నాటి జిల్లా కార్యదర్శిగా పనిచేసిన అనభేరి ప్రభాకర్ రావు, చెన్నమనేని రాజేశ్వర్ రావు,దేశిని చినమల్లయ్య, చాడ వెంకటరెడ్డి,మర్రి వెంకటస్వామిల వారసత్వాన్ని కొనసాగించే అవకాశం కల్పించినందుకు రాష్ట్ర,జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలోని 16 మండలాల్లో పార్టీ నిర్మాణాన్ని మరింత పెంచడం కోసం గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహిస్తూనే జిల్లా కార్యవర్గ కౌన్సిల్ సభ్యుల పార్టీ కార్యకర్తలు అందరి సహకారంతో పార్టీని మరింత ముందుకు నడిపిస్తానని తెలిపారు. జిల్లాలో కొంతమంది అధికారులు, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని వారిపై ప్రభుత్వ నియంత్రణలేకుండా పోయిందని అలాంటి అధికారులపై చర్యలు తీసుకునేందుకు, ప్రజల పక్షాన నిలుస్తూ పోరాటాలు నిర్వహిస్తామని, జర్నలిస్టుల సమస్యలపై కూడా తమ పార్టీ ఉద్యమిస్తుందని శ్రీనివాస్ తెలిపారు.విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోనగంటి కేదారి,అందె స్వామి,కసిరెడ్డి సురేందర్ రెడ్డి, గూడెం లక్ష్మి నాగెల్లి లక్ష్మారెడ్డి ,బోయిని తిరుపతి, పిట్టల సమ్మయ్య,కిన్నెర మల్లవ్వ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపెల్లి రాజు. కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, కంది రవీందర్ రెడ్డి, అందె చిన్న స్వామి, బ్రామండ్లపెల్లి యుగంధర్,మచ్చ రమేష్, బోనగిరి మహేందర్,బీర్ల పద్మ, కొట్టె అంజలి,నాయకులు చెంచలమురళి, మామిడిపెల్లి హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.